కాంగ్రెస్‌వి అలవిగాని హామీలు..

- తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారు..
- పాలన చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి..
- సన్నాహక సమావేశాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

టేకులపల్లి, ఏప్రిల్ 28: కాంగ్రెస్‌వన్నీ అలవిగాని హామీలేనని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు విమర్శించారు. వాటిని అమలుచేయలేక తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. పాలన చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి.. నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు మళ్లీ కొత్త వేషాలు వేస్తున్నారని, 'దేవుళ్లపై ఒట్టు' అంటూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఇలాంటి మాయమాటల కాంగ్రెస్ మళ్లీ ఓట్ల కోసం వస్తున్నందున ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో రేగా మాట్లాడారు. 'రేవు దాటేదాక ఓట మల్లయ్య.. రేవు దాటాక బోడ మల్లయ్య..' అన్నట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి తీరు ఉందని విమర్శించారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, రూ.4 వేల చొప్పున ఆసరా పింఛన్లు ఇస్తామని చెప్పి అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేయించుకున్న ఆయన.. నాలుగు నెలలు దాటినా వాటి ఊసెత్తడం లేదని విమర్శించారు. పైగా ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలకు ముందు మళ్లీ మాటమార్చారని, ఆగస్టు 15 నాటికి రుణాలు మాఫీ చేస్తామంటూ అబద్ధపు హామీలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ఈ నెల 30న కొత్తగూడెంలో జరిగే పార్టీ అధినేత కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలని కోరారు. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్, బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, లక్కినేని సురేందర్‌రావు, బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, బానోత్ రామానాయక్, చీమల సత్యనారాయణ, కిషన్, ఇస్లావత్ బాలునాయక్, లక్కినేని శ్యామ్‌బాబు, భూక్యా లాలునాయక్, మాలోత్ పూల్‌సింగ్‌నాయక్, బర్మావత్ శివకృష్ణ, భూక్యా రాజా, నరేశ్, రవికుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రేగా కాంతారావు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

కేసీఆర్ బస్సు యాత్రను సక్సెస్ చేయాలి

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 28: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కొత్తగూడెంలో ఈ నెల 30న సాయంత్రం నిర్వహిస్తున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ నామా నాగేశ్వరరావు గెలుపు కోసం పనిచేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని జానకీపురం శివారున బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయిన పల్లి సుధాకర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం కేసీఆర్ కొత్తగూడెంలో రోడ్ షో నిర్వహిస్తున్నారని, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు, వైస్ ఎంపీపీ మామిళ్లపల్లి రామారావు, నాయకులు దిండిగల రాజేందర్, మామిళ్లపల్లి లక్ష్మణరావు, నర్సారెడ్డి, వీరబోయిన వెంకటేశ్వర్లు, పోట్రు వెంకటేశ్వరరావు, చిరంజీవి, గోపీనాథ్, అచ్చన రామకృష్ణ, హమీద్, రాంబాబు, అప్పారావు, చిరంజీవి, రమేశ్ పాల్గొన్నారు.

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 28 : ఈ నెల 30వ తేదీన జరిగే కేసీఆర్ రోడ్‌షోను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కోరారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరూ సమష్టిగా పనిచేసి అధికసంఖ్యలో పాల్గొని కేసీఆర్ రోడ్‌షో, పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పల వెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్‌కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీలు బదావత్ శాంతి, భూక్యా సోనా, నాయకులు పాల్గొన్నారు.

పినపాక, ఏప్రిల్ 28: కొత్తగూడెంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన బస్సుయాత్రను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డు నందు ఉన్న బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 30న అధినేత కేసీఆర్ కొత్తగూడెంలో నిర్వహిస్తున్న బస్సుయాత్రను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువకులు, మహిళలు, కార్మికులతో పాటు అన్నివర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో సీనియర్ నాయకులు కోలేటి భవానీశంకర్, పొనుగోటి భద్రయ్య, సొసైటీ చైర్మన్ రవివర్మ, రాయలబాబు, చింతపాటి సత్యం, బత్తుల వెంకటరెడ్డి, షేక్ జహంగీర్, కామేష్, కొండేరు రాము, ముక్కు నాసర్ రెడ్డి, గాండ్ల అశోక్, కంది సుబ్బారెడ్డి, కంది వెంకటరెడ్డి పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, ఏప్రిల్ 28: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సుయాత్రను జయప్రదం చేయాలని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పిలుపునిచ్చారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు బస్సుయాత్రలో పాల్గొనాలని కోరారు.

కార్యకర్తలే నా బలం.. ధైర్యం

- అత్యధిక మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

సమావేశంలో మాట్లాడుతున్న నామా నాగేశ్వరరావు

పాల్వంచ, ఏప్రిల్ 28 : కార్యకర్తలకు ఏ చిన్న కష్టం వచ్చినా అండగా ఉంటానని, కార్యకర్తలే నా బలం.. ధైర్యం అని, రెండుసార్లు నన్ను పార్లమెంట్‌కు ఆశీర్వదించారని, మూడోసారి కూడా ఆశీర్వదించి పంపిస్తే జిల్లాను మరింత అభివృద్ధి చేస్తానని ఖమ్మం బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. పాల్వంచలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన మాట్లాడారు. అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే జిల్లా వాణిని పార్లమెంట్ సాక్షిగా వినిపిస్తానని, తెలంగాణ, జిల్లా ప్రయోజనాలు కాపాడుతానని అన్నారు. ఆరు గ్యారెంటీలతో అందరినీ మోసం చేసిందని, ప్రజలు మళ్లీ కాంగ్రెస్ మాయమాటలు నమ్మే రోజులు లేవని, కాంగ్రెస్‌కు, బీజేపీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో కిలారు నాగేశ్వరరావు, శ్రీరాంమూర్తి, విశ్వనాథం, నాయుడు, యాకేష్, బాలకృష్ణ, వీరన్న, మధు, సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, ప్రకాష్, మేదరమెట్ల వెంకటేశ్వర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో వసతుల ఏర్పాటుకు చర్యలు

ఆశ్రమ పాఠశాలలో వసతులను పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

దుమ్ముగూడెం, ఏప్రిల్ 28: ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు ఇంటిని మరిపించేలా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రామచంద్రునిపేట గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, విద్యార్థుల కోసం ఏర్పాటు మంచాలను, డార్మెటరీ, డైనింగ్‌హాల్ వాటిని పరిశీలించారు. వేసవి సెలవుల నేపథ్యంలో పాఠశాలలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పీవో మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభించే నాటికి పాఠశాలల్లో ఏమైనా మరమ్మతులు ఉంటే పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు కింద పడుకోకుండా వారికి మంచాలు, టాయిలెట్ తదితర రిపేర్లు ఉంటే పాఠశాల ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఏటీడీవో, స్పెషలాఫీసర్ నర్సింగరావును ఆదేశించారు. హెచ్ఎంలు స్థానికంగా ఉండి మరమ్మతులపై దృష్టి సారించి పాఠశాలల ప్రారంభంనాటికి పనులు పూర్తి చేయించేలా చూడాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వీరమ్మ, సిబ్బంది ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పూర్వ ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

భద్రాచలం, ఏప్రిల్ 28: ప్రతి వ్యక్తి జీవితానికి పాఠశాల విద్యే పునాదిగా నిలుస్తుందని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని కొర్రాజుల గుట్ట పాఠశాలలో 1994-95లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సీ బాబురావు, ఐ బాబురావు, కాంతారావు, వాణిదేవి, మేరీశ్రీ, కుమారి, షరీఫ్ మాట్లాడుతూ.. 30 ఏళ్ల తరువాత విద్యార్థులు ఒకేచోట కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అప్పుడు చదువుకున్న విద్యార్థులు మాతో కుటుంబ సభ్యుల్లా ఉండేవారని, ఇప్పటికి వారితో అనుబంధం కొనసాగుతూనే ఉందన్నారు. దేశ, దేశాల్లో స్థిరపడ్డ వారందరూ సమయం వచ్చినప్పుడల్లా మమ్మల్ని కలుస్తూ వారి అనుభవాలను పంచుకుంటూ ఉంటారని అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు బండారు భాస్కర్, రెడ్డిమళ్ల సురేష్, ఆచంట మాధవ్, కుసుమ సుభాష్, వెంకటరెడ్డి, రమేష్, రామారావు, కెజ్యారాణితో, కొడెం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'పేట' కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు

- ఎంపీ అభ్యర్థి కార్నర్ మీటింగ్‌కు తుమ్మల వర్గం డుమ్మా
- అదే బాటలో పాత కాంగ్రెస్ నాయకులు
- 26న ఎమ్మెల్యే జారే ప్రత్యేక విందు
- పొంగులేటి, రామసహాయం వర్గీయులకు ప్రత్యేక ఆహ్వానం
- తమను అవమానించారంటూ తుమ్మల వర్గం, కాంగ్రెస్ నేతల అసంతృప్తి
- తాజాగా టీడీపీ నేతలతో కలిసి అల్లిపల్లిలో రహస్య సమావేశం

అల్లిపల్లిలో సమావేశమైన కాంగ్రెస్‌లోని తుమ్మల వర్గం నేతలు, పాత కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట/అశ్వారావుపేట, ఏప్రిల్ 28: అశ్వారావుపేట కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. దమ్మపేట, అశ్వారావుపేటల్లో ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ఆదివారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌ను బహిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు కొందరు ముందే నిర్ణయించుకున్నారు. దానిని అమలు చేసి చూపించారు. కాంగ్రెస్‌లోని తుమ్మల వర్గం నేతలు, పాత కాంగ్రెస్‌లోని మరికొంతమంది నాయకులు, టీడీపీ నాయకులు దమ్మపేట మండలం అల్లిపల్లిలోని ఒక నాయకుడి ఇంట్లో సమావేశమైనట్లు తెలిసింది. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కేవలం మంత్రి శ్రీనివాసరెడ్డి వర్గానికే ప్రాధాన్యమిస్తున్నారని ఆ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. గ్రామాల్లోని ఎమ్మెల్యే జారే, మంత్రి పొంగులేటిల ప్రధాన అనుచరులకు మాత్రమే ప్రాధాన్యమిస్తూ కాంగ్రెస్‌లోని తుమ్మల వర్గ నాయకులను, పాత కాంగ్రెస్ నాయకులను పక్కన పెడుతున్నారని వాపోయినట్లు తెలిసింది. తమవర్గంలోని నాయకుల మాట ప్రకారమే పని చేయాలంటూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జారే ఆదినారాయణలు అధికారులకు సైతం ఆదేశాలిచ్చినట్లు చెప్పుకొని ఆందోళన వెళ్లగక్కుకున్నారు. ఈ నెల 26న దమ్మపేట మండలం వడ్లగూడెంలో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశం అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.. గండుగులపల్లిలోని తన ఇంట్లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారని, దీనికి తన వర్గం వారితోపాటు మంత్రి పొంగులేటి, ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి వర్గాల నాయకులను మాత్రమే ఆహ్వానించుకున్నారని, తమను ఆహ్వానించకుండా అవమానించారని చర్చించికున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా అల్లిపల్లిలో సమావేశమైన అసంతృప్త నేతల్లోని కొందరు.. దమ్మపేట, అశ్వారావుపేట కార్నర్ మీటింగులకు హాజరవడం కొసమెరుపు. ఈ నేపథ్యంలో ఈ వర్గ విభేదాలు ఎటువైపు దారితీస్తాయోనని నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఇదే అశ్వారావుపేటలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభ నిర్వహించిన స్థలంలోనే రఘురాంరెడ్డి కూడా ఆదివారం మీటింగ్ నిర్వహించారు. కానీ ఈ మీటింగ్‌కు ప్రజల హాజరు అంతంతమాత్రంగానే ఉంది.

అథ్లెటిక్స్‌లో జిల్లాకు ఏడు పతకాలు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 28 : తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేసన్ ఆధ్వర్యంలో సూర్యాపేట ఎన్‌వీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర మిడిల్, లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో జిల్లా అథ్లెట్లు ఏడు పతకాలు సాధించారు. 1 బంగారం, 2 రజిత పతకాలు, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. గెలుపొందిన వారిని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహిదర్ తెలిపారు. భద్రాచలంకు చెందిన వర్సారాజు, 400 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం, కొత్తగూడెంకు చెందిన ఎం.ఇందు, 2 వేల మీటర్ల పరుగుపందెంలో రజిత పతకం, పాల్వంచకు చెందిన వినయ్, 800 మీటర్ల పరుగుపందెంలో రజిత పతకం, కొత్తగూడెంకు చెందిన ఎం.సంగీత 400 మీటర్ల పరుగుపందెంలో కాంస్య పతకం, ఎం.అభిల్ 2000 మీటర్ల పరుగుపందెంలో కాంస్య పతకం, పాల్వంచకు చెందిన డి.లోకేష్ వంద మీటర్ల పరుగుపందెంలో కాంస్యపతకం గెలుపొందారు. ఈ సందర్భంగా క్రీడాకారులను, కోచ్‌లు నాగేందర్, ఎం.నరేశ్, శివను జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ జీవీకే మనోహర్‌రావు, అధ్యక్షుడు గొట్టాపు రాధాకృష్ణ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి రాసపల్లి రాజేంద్రప్రసాద్ అభినందించారు.

కేటీపీఎస్‌లో హోరాహోరీగా టీఎస్ జెన్కో క్రీడలు

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

పాల్వంచ, ఏప్రిల్ 28 : కేటీపీఎస్, 5, 6దశల స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్స్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్, కబడ్డీ పోటీలు ఆదివారం కూడా హోరాహోరీగా కొనసాగాయి. కబడ్డీ పోటీల్లో మొదటి మ్యాచ్ కేటీపీఎస్ 5, 6 దశలు, వైటీపీఎస్ మ్యాచ్‌లో కేటీపీఎస్ 5,6 దశలు 27 పాయింట్లతో విజయం సాధించింది. రెండో మ్యాచ్ భూపాలపల్లి సెవెంట్ స్టేజ్ మద్య జరిగిన మ్యాచ్‌లో 26 పాయింట్లతో ఏడో దశ విజయం సాధించింది. డిస్కస్‌త్రో విభాగంలో టి.సతీష్ మొదటి బహుమతి, అమీర్ ఖాన్ రెండో బహుమతి, కే.వెంకటేశ్వర్లు మూడోస్థానంలో నిలిచించారు. షార్ట్‌పుట్‌లో సతీష్ మొదటి స్థానం, శేషు, ద్వితీయ స్థానం, రమేశ్ మూడోస్థానం సాధించారు. 800 మీటర్ల రన్నింగ్‌లో సతీశ్ మొదటిస్థానం, ప్రవీణ్ రెండో స్థానం, 1500 మీటర్ల పరుగుపందెంలో సతీశ్ మొదటిస్థానంలో నిలిచారు. జావలిన్ త్రో విభాగంలో మొదటి స్థానం భాను, ద్వితీయ స్థానం మోహన్, మూడో స్థానం కచ్చా రమేశ్ సాధించారు. ఈ క్రీడలను జెన్కో డిప్యూటీ సెక్రటరీ లోహిత్ ఆనంద్ పర్యవేక్షించారు. ఈ క్రీడలకు రిఫరీలుగా లక్ష్మణ కృష్ణ, వీరూనాయక్ వ్యవహరించారు. ఎండ సైతం లెక్క చేయకుండా కార్మికులు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని విభాగాల్లో కేటీపీఎస్ 5,6 దశలు చాంపియన్‌గా నిలిచే అవకాశం ఉందని 5, 6 దశల క్రీడల కార్యదర్శి తంబళ్ల వీరస్వామి తెలిపారు.

బీటీపీఎస్‌లో కార్మికులకు కొత్త సమస్య

మణుగూరుటౌన్, ఏప్రిల్ 28: మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కొత్త సమస్య తలెత్తింది. విద్యుత్ ఉత్పాదనలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఏదైనా అనారోగ్య సమస్య కానీ, ప్రమాదం గానీ జరిగితే కనీస ప్రథమ చికిత్స(వైద్యసేవలు) చేయాల్సిన బాధ్యత బీటీపీఎస్ యాజమాన్యంపై ఉంటుందని, కానీ బీటీపీఎస్‌లో కాంట్రాక్టు కార్మికులకు వైద్యం చేయవద్దని, వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొనడమే కాకుండా అధికారులకు, సిబ్బందికి ఓ అధికారి లేఖలు రాయడమే కాకుండా నోటీస్‌బోర్డుపై ''కాంట్రాక్టు కార్మికులకు వైద్యసేవలు అందించబడవు'' అని రాసి పెట్టడం విమర్శలకు దారి తీస్తోంది. రోజూ కష్టపడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇలాంటి చర్యలు తీసుకోవడంపై కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాట్రాక్టు కార్మికులకు వైద్యం అందిస్తే వారిని ఉద్యోగంలో నుంచి తొలగిస్తామంటూ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్లాంటు వైద్యవిభాగంలో పనిచేసే సిబ్బంది కూడా కాంట్రాక్టు కార్మికులే కావడం గమనార్హం. బీటీపీఎస్, జెన్కో ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★ I, DALAPATHI SRINIVASAA RAJU CHANGED MY NAME AS DALAPATHI SRINIVASA RAJU S/o. Dalapathi Nancharaiah, R/O. H.No.4-196, Koyagudem, Tekulapally, - 507123, BK DIST.
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 28 : ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన సరదా సంభాషణ ఒకరిపై దాడికి దారితీసిన ఘటన మండలంలోని సంగం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సంగం గ్రామానికి చెందిన అప్పుల సురేశ్, బొబ్బిలి నవీన్‌కుమార్ ఇద్దరు స్నేహితులు. సంగంలో శనివారం రాత్రి ఇద్దరు సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నారు. స్వంత విషయాలు ప్రస్తావన దొర్లింది. సురేశ్ మాటలు నవీన్‌కు ఆగ్రహం తెప్పించాయి. దీంతో నవీన్ దగ్గర్లోని రాయి తీసుకొని సురేశ్‌పై విసేరేసరికి తలకు గాయాలయ్యాయి. ఆదివారం సురేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు నవీన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మణుగూరుటౌన్, ఏప్రిల్ 28: మణుగూరు పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాలీ ఆటోలో రేషన్ బియాన్ని తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్నారు. బియ్యంతోపాటు ట్రాలీ ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాపర్ వైర్ చోరీ

పినపాక, ఏప్రిల్ 28: మండల కేంద్రంలోని ఏడూళ్లబయ్యారంలో దుండగులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్‌వైర్‌ను దొంగిలించిన ఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. పంట పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దుండగులు ధ్వంసం చేసి ఉండడాన్ని గమనించిన రైతులు పడాల సుబ్బరాజు, పొలిశెట్టి గణపతిరావు, మందటి దానయ్య విద్యుత్ శాఖ ఏఈ కావ్యకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న విద్యుత్ అధికారులు పరిశీలించి గుర్తుతెలియని వ్యక్తులు కాపర్ వైర్‌ను దొంగిలించేందుకు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి ఉంటారని, బాధిత రైతులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

విలేకరిపై కేసు నమోదు

సారపాక, ఏప్రిల్ 28: ఇసుక వ్యాపారి నుంచి డబ్బులు డిమాండ్ చేసిన ఓ విలేకరిపై ఆదివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సారపాక భాస్కర్‌నగర్‌కు చెందిన కైపు రాజశేఖరరెడ్డి ఇసుక రవాణా చేస్తుంటాడు. ఈ క్రమంలో సారపాకకు చెందిన బీఆర్‌కే న్యూస్ ఛానల్ విలేకరి నందమూరి లక్ష్మణ్.. రాజశేఖర్‌రెడ్డిని కలిశాడు. ఇసుక తోలుకోవాలంటే ప్రతిరోజూ తనకు రూ.2 వేలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. దీంతో అతడు ఆ విలేకరికి ప్రతి రోజూ డబ్బులు ఇస్తూ ఇసుక రవాణా చేసుకుంటున్నాడు. ఇటీవల 'నువ్వు ఇచ్చే రూ.2వేలు సరిపోవడం లేదు.. ఒకేసారి రూ.లక్ష ఇవ్వాలి' అని బెదిరించడం ప్రారంభించాడు. ఈ వేధింపులు తట్టుకోలేకపోయిన రాజశేఖరరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బూర్గంపహాడ్ ఎస్సై సుమన్.. విలేకరి నందమూరి లక్ష్మణ్‌పై కేసు నమోదు చేశారు.

గంజాయి పట్టివేత

భద్రాచలం, ఏప్రిల్ 28: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు పట్టణ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసుల తనిఖీల్లో గంజాయి పట్టుకున్నారు. ఆదివారం సాయంత్రం పట్టణ ఎస్సై విజయలక్ష్మి కూనవరం రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శ్యామ్, యాకసిరి జగదీష్‌కుమార్ ఇద్దరూ బైక్‌పై గంజాయితో వస్తుండగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకొని తనిఖీ చేయగా ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వారిని విచారించగా తమది నెల్లూరు అని, సీలేరు నుంచి 10.5 కిలోల ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు చెప్పినట్లు ఎస్సై వెల్లడించారు. వారి వద్ద ఉన్న సెల్ ఫోన్లు, బైక్‌ను, ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ అమూల్యమైన జీవితాలను, భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠ